క్లుప్తంగా

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

టెక్కలి: యుక్త వయసు కలిగిన బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని గైనకాలజిస్టు డాక్టర్ స్వర్ణరేఖ సూచించారు. రుతుక్రమం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, మహిళా సాధికార విభాగం సభ్యులు పాల్గొన్నారు.

పిల్లలు బడిలో ఉండాలి



కోటబొమ్మాళి: ర్యాలీ చేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: బడిఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలోనే ఉండాలని విద్యాశాఖాధికారులు అన్నారు. కోటబొమ్మాళిలో ప్రకాష్‌నగర్ కాలనీలో కేజీబీవీ విద్యార్థులతో 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవోలు ఎస్.అప్పలరాజు, లఖినేని విశ్వప్రతాప్ మాట్లాడుతూ.. పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలల్లో చేర్పించి వారికి మంచి భవిష్యత్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ కె.లక్ష్మీప్రశాంతి, హెచ్ఎం ఆనందరావు, ఉపాధ్యాయులు బి.సూర్యనారాయణ, కె.భాస్కరరావు ఉన్నారు.

మహానంది పురస్కారానికి కృష్ణారెడ్డి ఎంపిక



కృష్ణారెడ్డి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన శాస్త్రీయసంగీత కళాకారులు ఆశి కృష్ణారెడ్డి మహానంది పురస్కారానికి ఎంపికయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి.నరసింహారావు జయంతి ఉత్సవాలు–2024 సందర్భంగా తెలంగాణ రాష్ట్రం కరీంనగర్‌లో ఈనెల 30వ తేదీన జరుగనున్న కార్యక్రమంలో కృష్ణారెడ్డికి అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ విషయాన్ని స్వచ్ఛందసంస్థ చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ నుంచి సమాచారం వచ్చినట్టు కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. అవార్డుకు ఎంపిక కావడంపై అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ



చిన్నతుంగంలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో ఐ.వి.రమణ తదితరులు

సంతబొమ్మాళి: పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ అన్నారు. వాటర్ ట్యాంకులు, బావుల్లో క్లోరినేషన్ చేయాలని సిబ్బందికి సూచించారు. చిన్నతుంగాం, తాళ్లవలస, కాపు గోదాయవలస పంచాయతీల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను బుధవారం పరిశీలించారు. ముందుగా సచివాలయాలను సందర్శించి సిబ్బంది హాజరు, పంచాయతీల రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాల్లో ఆరోగ్య అవగాహన సర్వే చేస్తున్న సచివాలయం సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎ.గోపాలరావు, చిన్న తుంగం సర్పంచ్ సిమ్మ గోవిందరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, తాళ్లవలస కె.జి.వలస పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వ్యాధులపై జీడి కార్మికులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పలాస: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని బొడ్డపాడు సర్పంచి తామాడ మదన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బొడ్డపాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో స్థానిక వైద్య సిబ్బంది, సచివాలయం అధికారులతో కలిసి బుధవారం పర్యటించారు. కాలువల్లో పూడికలు తీయాలని, మంచినీటి ట్యాంకర్లను శుభ్రం చేయాలని చెప్పారు. ఎంపీటీసీ సభ్యుడు మద్దిల పాపారావు, పంచాయతీ కార్యదర్శి మీనాకుమారి ఉన్నారు.

ప్రథమచికిత్స పెట్టెలు ఏర్పాటు



పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్సపెట్టె

ఇచ్ఛాపురం: స్థానిక స్వచ్ఛందసంస్థ జేసీఐ సౌజన్యంతో ఇచ్ఛాపురం పట్టణంలోని నాలుగు ప్రదేశాల్లో ప్రథమచికిత్స పెట్టెలను ఏర్పాటు చేశారు. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, విద్యుత్ కార్యాలయం ఆవరణలో వీటిని బుధవారం ఏర్పాటు చేశారు. జేసీఐ అధ్యక్ష, కార్యదర్శులు షణ్ముఖరావు, పవన్‌కుమార్, ప్రతినిధులు డిల్లేశ్వరరావు, స్వరూప్‌కుమార్, మధు ఉన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- టెక్కలి జూనియర్ సివిల్‌జడ్జి తేజ చక్రవర్తి మల్ల

టెక్కలి: మాదక ద్రవ్యాల వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజ చక్రవర్తి మల్ల అన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, మానవ అక్రమ రవాణా వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా టెక్కలిలోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని రకాల మందుల విషయంలో మితిమీరిన మత్తు కలిగిన ఔషధాల విక్రయాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిమితికి మించి ఔషధాలను క్రయా విక్రయాలు చేయకూడదని జడ్జి హెచ్చరించారు. కార్యక్రమంలో ఔషధ నియంత్రణ అధికారి ఎస్.యుగంధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, మెడికల్ దుకాణాల అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.జగమ్ పాల్గొన్నారు.

విద్యార్థులతో అవగాహన ర్యాలీ

టెక్కలి: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ విద్యార్థులతో అవగాహన ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవ సందర్భంగా సెబ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. సరదాగా అలవాటయ్యే మత్తు పదార్థాల



టెక్కలి ర్యాలీలో విద్యార్థులు, సెబ్, పోలీస్ సిబ్బంది

వినియోగం కొన్ని రోజుల తరువాత మరింత చేటు కలిగిస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీటీఎఫ్‌సీ ఐ.రామచంద్రకుమార్, ఇన్‌స్పెక్టర్ జి.ఎస్.రాజశేఖర్, ఎస్‌ఐలు కె.లక్ష్మి, వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.కిరణ్మయి, అధ్యాపకుడు రవికుమార్‌తో పాటు విద్యార్థిని, విద్యార్థులు, సెబ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తుపదార్థాలతో జీవితం నాశనం

ఇచ్ఛాపురం: మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సీఐ టి.ఇమ్మాన్యుయేల్ రాజు అన్నారు. మాదకద్రవ్యాల వినియోగంపై వ్యతిరేఖంగా పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారం చేసి మాదకద్రవ్యాలకు వ్యతిరేఖంగా డ్రగ్ రహిత సమాజస్థాపనకు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ ఎస్‌ఐలు వి.సత్యన్నారాయణ. లక్ష్మణరావు, జ్ఞానభారతి పాఠశాల సీఈవో జోహార్‌ఖాన్, ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల, బాలికల కళాశాల,



ఇచ్ఛాపురం: ప్రతిజ్ఞ చేస్తున్న సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు, ఎస్‌ఐలు

జ్ఞానభారతి పాఠశాల విద్యార్థులు, కళాశాలల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్ రహిత పలాసగా మార్చాలి..

కాశీబుగ్గ: ఆంధ్రా–ఒడిశా సరిహద్దులలో ఉన్నటువంటి పలాస నియోజకవర్గాన్ని డ్రగ్ రహితంగా మార్చాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో అధికారులు నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. మత్తుకు బానిసైతే చేకూరే నష్టంపై పాఠశాల, కళాశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. కాశీబుగ్గ డీఎస్పీ నాగేశ్వరరెడ్డితో కలిసి డ్రగ్ రహిత సాంగ్‌కు సంబంధించిన సీడీని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీచేపట్టారు. మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు పాల్గొన్నారు. పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో కూడా మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

యువత అప్రమత్తంగా ఉండాలి

సోంపేట: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కాశీబుగ్గ డీఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, యువతకు మత్తు పదార్థాలు వాడకం వలన కలుగునష్టాలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యాక్రమాలు నిర్వహించారు. సోంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ మల్లేశ్వరరావు, ఎస్‌ఐ బి.హైమావతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సోంపేట పట్టణంలో ఎస్ఈబీ ఆధ్వర్యంలో సీఐ చంద్రమోహన్‌కుమార్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు

కవిటిలో..

కవిటి: సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను అరికట్టేందుకు మనమంతా సమష్టిగా పోరుసల్పాలని కవిటి ఎస్‌ఐ కె.రాము అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంలో భాగంగా కవిటిలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు నినాదాలు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.



టెక్కలి: మాట్లాడుతున్న సివిల్ జడ్జి తేజ చక్రవర్తి మల్ల



కాశీబుగ్గ: యాంటిడ్రగ్స్ సాంగ్ సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష, పోలీసు అధికారులు



కాశీబుగ్గ:డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న జడ్జి మాధురి



కాశీబుగ్గ: యాంటి డ్రగ్ డే ప్లకార్డుతో విద్యార్థిని



కాశీబుగ్గ:ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు



సోంపేట: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ నాగేశ్వరరెడ్డి



సోంపేట: ఎస్ఈబీ ఆధ్వర్యంలో విద్యార్థుల మానవహారం



కవిటి:ర్యాలీలో విద్యార్థులు, పోలీసులు

సుపరిపాలన అందించాం

- మండల సమావేశంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



సమావేశానికి హాజరైన సభ్యులు, అధికారులు

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నివర్గాలు మెచ్చేలా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సుపరిపాలన అందించామని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. కంచిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామారావు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజా సేవ చేయదానికేనని, దీన్ని గుర్తుంచుకొని సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి గెలుపొందారని, వాటిని సక్రమంగా అమలు చేయాలని అన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనపై చర్చ..

ఇదిలా ఉండగా వ్యవసాయ శాఖకు సంబంధించిన సమీక్షలో విత్తనాలు పంపిణీ చేసే కార్యక్రమంలో ప్రజలతో ఎన్నికై న ప్రజాప్రతినిధులను విస్మరించి పంపిణీ చేపట్టడంపైన స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మిగతా సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మిగతా శాఖల యంత్రాంగం కూడా ఇకముందు ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల నుంచి రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు తప్పనిసరిగా సమాచారం ఇచ్చి, ఆహ్వానించాలని ఎంపీపీ సూచించారు. విద్యుత్‌శాఖపై జరిగిన చర్చలో సాగరనాగాం, పెద్దశ్రీరాంపురం, నాతపుట్టుగ, కొరికానపుట్టుగ తదితర గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉందని, దీన్ని సరిచేయాలని సభ్యులు కోరారు. వైఎస్సార్ చేయూత పథకం కింద పలువురు మహిళలకు ఇంతవరకు పూర్తిస్థాయిలో వారి అకౌంట్లలో 18,750 రూపాయలు ఇంకా జమవ్వలేదని, ఆయా ఖాతాలకు డబ్బులు జమయ్యేటట్లు చూడాలని ఎంపీపీ దేవదాస్‌రెడ్డి వైఎస్సార్‌కేపీ సిబ్బందికి సూచించారు. సమావేశంలో ఎంపీడీవో వి.నీరజ, తహసీల్దార్ ఎం.వి.కె.ఎస్.రవి, ప్రత్యేక ఆహ్వానితులు వజ్జ మృత్యుంజయరావు, దుర్గాసి ధర్మారావు, లడ్డు కేశవపాత్రో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విత్తనాలు పంపిణీ



సంతబొమ్మాళి: విత్తనాలను అందజేస్తున్న దృశ్యం



నందిగాం: విత్తనాలను అందజేస్తున్న అధికారులు, నాయకులు

సంతబొమ్మాళి: మండలంలోని బోరుభద్ర రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలను ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం పంపిణీ చేశారు. విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వజ్జ ప్రభాకరరావు, వెంకటేష్, వల్లభ వసంతరావు, అరంగి రామారావు ఉన్నారు.

నందిగాం: నరేంద్రపురం పంచాయతీ పాలవలసలో ప్రాంతీయ తీర ప్రాంత వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా రైతులకు వందశాతం రాయితీపై నూతన వరి వంగడాలైన సీఆర్–ధన్–412, సీఆర్–ధన్–414 రకాలను అధికారులు, టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. వ్యవసాయాధికారి శ్రీకాంత్‌వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ సంస్థ శాస్త్రవేత్తలు ఎంటమాలజిస్ట్ కిరణ్‌గాంధీ, ఎగ్రానమిస్ట్ శ్యామ్, కోటేశ్వరరావులు నూతన వంగడాల లక్షణాలను తెలియజేశారు. వీఏఏలు అరవింద్, హరిత, స్థానిక సర్పంచ్ బోకర సన్యాసిరావు, టీడీపీ నాయకులు పినకాన అజయ్‌కుమార్, మళ్ల బాలక్రిష్ణ, పోలాకి చంద్రశేఖర్, సబ్బి జానకీరాం ఉన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలోని మహాత్మ జ్యోతిపూలే మత్స్యకార గురుకుల పాఠశాలలో అతిథి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను తన క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో లీలా, పద్మ, పార్వతి, సావిత్ర, లక్ష్మి, సునీత ఉన్నారు.

సక్రమంగా విధులు నిర్వహించాలి

కాశీబుగ్గ: పలాస రెవెన్యూ డివిజన్‌ని ఉద్యోగులంతా సక్రమంగా విధులు నిర్వహించాలని ఆర్డీవో భరత్ నాయక్ ఆదేశించారు. తన కార్యాలయంలో అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సమస్యలపై దృష్టిసారించి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డీఎల్‌డీవో, డీఎల్‌పీవో, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ, విద్యుత్ ఏఈలు, ఆర్అండ్‌బీ ఈఈ, ఎస్ఈబీ సీఐ, మైన్స్ ఏడీ పాల్గొన్నారు.



అధికారలతో సమీక్షిస్తున్న భరత్‌నాయక్

బొరివంకలో వైద్య శిబిరం



వైద్యశిబిరంలో సిబ్బంది

కవిటి: గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కార్డియాలజిస్ట్ డాక్టర్ అప్పికట్ల శ్రీకాంత్ అన్నారు. బొరివంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శ్రీకాకుళం జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు బెందాళం విజయకృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ



వివేకానందరెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ నాయకుడు, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డిని ఎంపీపీ బోర పుష్ప, పలువురు నాయకులు బుధవారం పరామర్శించారు. వివేకానందరెడ్డి మాతృమూర్తి రమణమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో ఈదుపురం గ్రామానికి వెళ్లి రమణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, నాయకులు పిలక సంతోష్, బుడుపు త్రినాథ్, ఆశి కృష్ణారెడ్డి ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కంచిలి: మండలంలోని పెద్ద అంపురం గ్రామానికి చెందిన ఏదూరి నారాయణ అనారోగ్యంతో చనిపోయారు. దీంతో అతనికి కుటుంబానికి స్థానిక ట్రూ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు అండగా నిలిచారు. రూ పదివేలు సేకించారు ఈ మొత్తాన్ని అతని కుటుంబానికి బుధవారం అందజేశారు. అలాగే పెద్దంపురం ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోట్ పుస్తకాలను ఫౌండేషన్ సభ్యులు పంపిణీ చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

పలాస: బొడ్డపాడు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని గ్రామానికి చెందిన రైతులు, యువజన సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు బుధవారం వినతిపత్రం అందజేశారు. బొడ్డపాడు గ్రామం నుంచి జాతీయ రహదారి వరకు రోడ్డు మరమ్మతులు చేయాలని, పలు సర్వే నంబర్లల్లో భూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో టీడీపీ నాయకులు కిక్కర డిల్లీరావు, సార జోగారావు, మామిడి కమల, బొడ్డపాడు యువజన సంఘం అధ్యక్షుడు తామాడ క్రాంతి ఉన్నారు.

వసతిగృహంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

కవిటి: మండలంలోని బొరివంక బీసీ బాలుర వసతిగృహంలో చేరేందుకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వసతిగృహ సంక్షేమ అధికారి జి.రామారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

నేత్రపర్వంగా శ్యామసుందరస్వామి వార్షిక కల్యాణం



కల్యాణం చేస్తున్న అర్చకులు



ఉత్సవ మూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం

టెక్కలి: టెక్కలి పట్టణంలోని శ్యామసుందర ఆలయంలో స్వామివారి వార్షిక కల్యాణాన్ని బుధవారం నేత్ర పర్వంగా నిర్వహించారు. అర్చకుడు పద్మనాభ పండా నేతృత్వంలో వేద పండితుడు భానుమూర్తి పర్యవేక్షణలో రుక్మిణి సమేత శ్యామసుందరస్వామి కల్యాణాన్ని జరిపించారు. భక్తులు ఆసక్తిగా ఈ సుందర సన్నివేశాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను తిరువీధిగా ఊరేగించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

పిల్లలను స్కూల్‌కు పంపాలి



బడిమానేసిన బాలికకు అవగాహన కల్పిస్తున్న పాఠశాల సిబ్బంది



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ఇచ్ఛాపురం రూరల్: అనివార్య కారణాలతో బడి మధ్యలో చదువు మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలకు పంపించాలని కొళిగాం ఉన్నత పాఠశాల హెచ్ఎం వాసుదేవరావు అన్నారు. ఈ పాఠశాలలో చదువుతూ మధ్యలో మానేసిన విద్యార్థుల జాబితాను తయారీ చేసి బుధవారం వారి తల్లిదండ్రులను కలిశారు. పదో తరగతి వరకు విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను వివరిస్తూ మరల వారిని బడిలో చేర్చుకున్నారు. ఉపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్, పీఎంసీ చైర్మన్ బసవల హరినారాయణ ఉన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని లొద్దపుట్టి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 'బడికి పోతా'ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్ని సర్కారు బడుల్లోనే చేర్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు సురేష్ పండా, మురళీధర్, వెంకటరమణ, అప్పలనాయుడు, పీడీ ఊర్మిళ ఉన్నారు.

వైభవంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం



హోమంలో భక్తులు

వజ్రపుకొత్తూరు: పూండి–గోవిందపురంలోని అయ్యప్పస్వామి ఆలయ 14వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం ఆరు గంటల నుంచే సుప్రభాత సేవా ప్రారంభమైంది. గోవిందపురం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు పుచ్చ ఈశ్వరరావు, కర్ని రమణ, ఉత్తరాల బాలరాజు దంపతులచే హోమ, అయ్యప్పకు ప్రీతి పాత్రమైన నారికేళ, పంచామృత, నెయ్యాభిషేకాలు చేశారు. మధ్యాహ్నం భక్తులు అన్నదానం చేశారు.ఆలయ గురుస్వాములు రాజారావు, దశరధరావు, పి.వేణుగోపాలరావు, ఎల్.శంకరరావు, కె.రాజేష్, గుంట సత్యం ఉన్నారు.

విద్యార్థినికి ప్రోత్సాహకం



సౌమ్యకు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న దృశ్యం

నందిగాం: మండలంలోని హరిదాసుపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి 546 మార్కులు తెచ్చుకున్న లఖినాన సౌమ్యకు గ్రామానికి చెందిన కణితి క్రిష్ణారావు, గోపాల క్రిష్ణలు రూ.10 వేలు ప్రోత్సాహకంగా అందించారు. పాఠశాలలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు కణితి నారాయణమూర్తి చేతుల మీదుగా ప్రోత్సాహక మొత్తాన్ని బుధవారం అందజేశారు. ఉపాధ్యాయుడు ఉదయ్ ఉన్నారు.

ఘనంగా అమ్మవారి వార్షికోత్సవం



పూజలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

సోంపేట: మండలంలోని జింకిభద్ర గ్రామదేవత అసిరిపోలమాంబ అమ్మవారి దేవాలయ వార్షికోత్సవాన్ని బుధవారం గ్రామస్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమం, కుంకుమ పూజలు జరిగాయి. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సర్పంచ్ తామాడ పద్మావతి, ఉప సర్పంచ్ సాహుకారి జాని, అనంత్ పెద్దకోట బత్తుల శంకర్ పాల్గొన్నారు.